ప్రజలే కాంగ్రెస్‌కు బలం, బలగం

- బీఆర్ఎస్ హామీలను నమ్మొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్
- ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఆలయంలో ప్రమాణం


జహీరాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

జహీరాబాద్: కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం ప్రజలేనని ఆ పార్టీ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో జహీరాబాద్ ప్రాంతం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ప్రజాసమస్యలను గాలికి వదిలేశారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు ఎంజీ రాములు, కండెం నర్సింహులు, గౌని శివకుమార్, అశోక్, మల్లికార్జున్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేస్తామని అఫిడవిట్‌తో ప్రమాణం..

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలను అమలుచేస్తామని ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరంలో అఫిడవిట్ సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలు విషయంలో వెనుకడుగు వేసేదిలేదని, ఇచ్చిన హామీలను నిలుపుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఝరాసంగం(జహీరాబాద్): బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రాజేందర్‌సింగ్, సీనియర్ నాయకుడు లియాఖత్ అలీతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు పెంటయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు సంగన్న ముదిరాజ్, నాయకులు నర్సింహులు, మున్నా, సూర్‌రెడ్డి, రవూఫ్, జహీర్ పాండు, ఖాసిం అలీ, ఇస్మాయిల్, అఖిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఝరాసంగంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ హయాంలోనే అన్నిరంగాల అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ ఝరాసంగం, ఈదులపల్లి, కొల్లూర్, పొట్టిపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌పాటిల్, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, నాయకులు సంగన్న ముదిరాజ్, పెంటయ్య, అశ్రఫ్‌అలీ, వాహెద్‌అలీ, మోహన్, తుకారాం, సంగమేశ్వర్, ఇస్రావుల్, ఫక్రోద్దీన్, ఖదీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


ఝరాసంగం: కేతకీలో కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఆలయాల్లో కార్తీక శోభ

వైభవంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఆవరణలో దీపాలను వెలగించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని హత్నూర మండలంలోని పలు దేవాలయాల్లో కార్తిక ఉత్సవాలను నిర్వహించారు. హత్నూర హనుమాన్ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. సుందరమ్మ తల్లి దేవాలయంలో దీపోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా హత్నూరలోని మాధుర గ్రామ శివారులోని దత్తాత్పల క్షేత్రంలో దీపారాధన, తదితర ప్రత్యేక పూజలు చేశారు.

కిటకిటలాడిన దేవాలయాలు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని ఆయా గ్రామాల్లోని దేవాలయాలు కార్తీకపౌర్ణమితో కిటకిటలాడాయి. జిన్నారంలోని రామాలయం, వీరన్నగూడెంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొల్లారంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

పటాన్‌చెరు టౌన్: కార్తీక పౌర్ణమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలోని ఉమామహేశ్వర దేవస్థానం, టోల్ గేట్ సమీపంలోని రామలింగేశ్వర దేవస్థానం, చైతన్‌నగర్ కాలనీలోని మహాదేవుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మానందాశ్రమంలో దీపోత్సవం

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా దీపోత్సవం నిర్వహించారు. మదనానంద సరస్వతి స్వామి, భగద్భక్త పరాగ పూజ్య పాద రాజయోగి వెంకటస్వామి గురుమూర్తులకు భక్తులు, శిష్యబృందం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


హత్నూర: దత్తాచల క్షేత్రంలో దీపోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు


జిన్నారం: బొల్లారంలో అన్నదానం చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు


పటాన్‌చెరు టౌన్: ఉమామహేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


మునిపల్లి: మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

క్లుప్తంగా

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

పటాన్‌చెరు టౌన్: అక్రమంగా మద్యం విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైన్స్, బార్లు, కల్లు కంపౌండ్‌లను ఈనెల 28వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి మూసివేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ పోలింగ్ ముగిసిన అనంతరం షాపులను తెరిచేందుకు అనుమతి ఉంటుందన్నారు. తమ ప్రాంతంలో మద్యం విక్రయించినా, డంప్ చేస్తే 8712658913కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆలోచించి ఓటు వేయండి

పటాన్‌చెరు టౌన్: తమ పిల్లల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని ఆలోచించి ఓటు వేయాలని బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బీఎస్పీ నాయకులు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు హామీ

నారాయణఖేడ్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు తాను హామీ అని ఆ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఖేడ్ నియోజకవర్గ ప్రజలకు రూ.100 బాండ్ పేపర్‌పై రాసి సంతకం చేసి ఇచ్చారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయబోరని బీఆర్ఎస్ ప్రచారం చేస్తుండడంతో స్పందించిన సంజీవరెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను రాసిఇచ్చిన బాండ్‌పేపర్లను జిరాక్స్‌లను తీసి పంపిణీ చేశారు.

గులాబీ శ్రేణుల ముమ్మర ప్రచారం

- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి
- ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన


మల్‌చెల్మలో ప్రచారం నిర్వహిస్తున్న తట్టు నారాయణ తదితరులు

జహీరాబాద్ టౌన్: బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ఆధ్వర్యంలో సోమవారం మల్‌చెల్మ గ్రామంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడోసారి సీఎం కేసీఆర్ సీఎం అయితే ప్రజల కష్టాలు తొలగిపోతాయన్నారు. జహీరాబాద్‌లో మాణిక్‌రావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, చందర్, వాహీద్‌అలీ, రాంచందర్, ఆనందం, మోహిన్, మోహీజ్, శేఖాపూర్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కల్బెమల్ గ్రామంలో..

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని కల్బెమల్ గ్రామంలో సర్పంచ్ మైపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మాణిక్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


న్యాల్‌కల్: కల్బెమల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

గోశాలకు పశుగ్రాసం అందజేత


గోశాలకు పశుగ్రాసం అందిస్తున్న నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయ గోశాలకు దాత సోమవారం పశుగ్రాసం అందజేశారు. మండల పరిధిలోని ఉసిరికపల్లి సర్పంచ్ బాబురావు ఎండు గడ్డి కట్టలు గోశాల నిర్వాహకులకు అందజేశారు. గోశాల నిర్వహణ దాతల సహాయంతో జరుగుతుందని, దాతలు విరివిగా వస్తు, ధన రుపంలో సాయం అందించాలని వారు కోరారు.

పోలీస్ బలగాల కవాతు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో సోమవారం సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో గాంధీ విగ్రహం నుంచి నూతన బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు వేయాలని సూచించారు.ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్, కానిస్టేబుల్ నవీన్, కృష్ణ, వినోద్, అమని, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.


కవాతు చేస్తున్న బలగాలు

కుమారుడికి తలకొరివి పెట్టిన తల్లి

చేగుంట(తూప్రాన్): కుమారుడికి తల్లి తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని అనంతసాగర్‌లో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చౌడం ఉదయ్‌కృష్ణ(22) మానసిక సమస్యతో బాధపడుతూ.. ఆదివారం రాత్రి ఉరేసుకున్నాడు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి గతంలోనే రాంచంద్రం మృతి చెందడంతో తల్లి కళావతి కుమారుడికి తలకొరివి పెట్టాల్సి వచ్చింది.

బీఎస్పీలో చేరిక

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ షఫీయోద్దీన్, తదితరులు జహీరాబాద్ బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి అధ్యర్వంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు. మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎన్‌కాలనీకి చెందిన అల్లూరి యాదమ్మ ఈనెల 21న రామచంద్రాపురం పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు దాటుతుండగా స్కూటీ ఢీ కొట్టింది. దీంతో చికిత్స కోసం బీరంగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్లకు డాక్టరేట్

పటాన్‌చెరు టౌన్: అమీన్‌పూర్ పరిధిలోని కిష్టారెడ్డిపేట పరిధిలోని ఎల్లంకి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామికి, రవిచంద్రకు జెఎస్ యూనివర్సిటీ ఉత్తరప్రదేశ్ నుంచి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) డాక్టరేట్ వరించినట్లు కళాశాల చైర్మన్ సదాశివరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను కళాశాల బృందం అభినందించింది.

కాంగ్రెస్‌లో చేరికలు

నారాయణఖేడ్: ఖేడ్ మండల పరిధిలోని హంగిర్గా(బి) గ్రామ బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ జాదవ్ జైపాల్‌నాయక్ తన అనుచరులతో సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం మనూరు మండలం కమలాపూర్‌లో గ్రామంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

'గ్యారంటీ'లను నమ్మితే ఆగమే

- ప్రగతి నిరోధక పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు
- బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాల క్షేమం
- పేదల గుండెచప్పుడు సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి


రామచంద్రాపురం: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను నమ్మి ఆగం కావొద్దని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్, పాశమైలారం, క్యాసారం, లక్డారం, రుద్రారం గ్రామాల్లో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిన బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎంపీపీ సుష్మా, జెడ్పీటీసీ సుప్రజ, వైస్ఎంపీపీ స్వప్న, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షుడు పాండు, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహగౌడ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా వందనపురి కాలనీ, 15వ వార్డు సాయిరామ్‌నగర్ కాలనీలో సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రమేష్‌గౌడ్, జ్ఞానేశ్వర్, ఓంప్రకాష్, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

పటాన్‌చెరు టౌన్: సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయ సమీపంలో మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాబుల్‌రెడ్డి, ముత్యాలు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు..

బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి సంపూర్ణం మద్దతు అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు పటాన్‌చెరు పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సంఘం జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, నాయకులు కనకరాజు, రవి అనిల్, నాని, మాధవులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెలంగాణ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించామన్నారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కులు వీధిదీపాలు, రక్షిత మంచి నీరు అందించామన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, పార్టీ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి మహిపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, పాస్టర్లు శంకర్, అబ్రహం, నాయకులు నర్సింహా, అశోక్, రాజు, దాసు, పాషా, సలీం, కార్యకర్తలు పాల్గొన్నారు.


పటాన్‌చెరు: ఇస్నాపూర్ రోడ్‌షోలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి


జిన్నారం: గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు


పటాన్‌చెరు డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు